రాగం: మధువంతి

తాళం: ఆది

గోవిందాశ్రిత గోకులబృందా

పావన జయజయ పరమానందా

1. జగదభిరామా సహస్రనామా

సుగుణధామా సంస్తుత నామా

గగనశ్యామా ఘనరిపుభీమా

అగణిత రఘువంశాంబుధిసోమా

2. గరుడతురంగా కారోత్తుంగ

శరధిభంగ ఫణిశయనాంగా

కరుణాపాంగా కమలాసంగా

వర శ్రీ వేంకటగిరిపతి రంగా